క్లుప్తంగా

ఎమ్మెల్యేను ఓటు అడిగిన బీజేపీ నాయకులు



ఎమ్మెల్యే సునీతారెడ్డితో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని బీజేపీ నాయకులు ఓటు అడిగారు. బీజేపీ నాయకులు అశోక్, భిక్షపతి, భాస్కర్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే సునీతారెడ్డి మండల పరిధిలోని గోమారం లోని పలు శుభకార్యాల్లో పాల్గొనగా, బీజేపీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

వైభవంగా ఆత్మలింగ ప్రతిష్ఠ ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో ఆత్మలింగం విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నారా యణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, కొండాపూర్ ఆశ్రమం పీఠాధిపతి సంగ్రామ్ మహరాజ్ హాజరై ప్రత్యేక పూజ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 వరకు ప్రత్యేక ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో యాదగిరి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ ఉపాధ్య క్షుడు యాదగిరి అన్నారు. అధ్యక్షుడిగా ప్రభా కర్, ఉపాధ్యక్షుడిగా భిక్షపతి, ప్రధాన కార్యద ర్శిగా స్వామి, కార్యదర్శిగా భాస్కర్, కోశాధికా రిగా శరత్‌లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నామన్నారు. ప్రజా సమస్యలతో పాటు సంఘం అభివృద్ధికి నూతన కమిటీ పని చేయాలని ఈ సందర్భంగా యాదగిరి సూచిం చారు. కార్యక్రమంలో పరమేశ్, వినోద్, మహేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అనుమతి లేకుండా చేపలు పట్టొద్దు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఆది వారం చెరువుల్లో సొసైటీ అనుమతి లేకుండా చేపలు పట్టొద్దని ముదిరాజ్ రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. బచ్చురాజీప ల్లి గ్రామంలో చెరువులో అక్రమంగా పక్కనే ఉన్న తండా గ్రామస్తులు చేపలు పట్టుకుం టున్నారని తెలిపారు. కావున ప్రభుత్వం చెరు వులో చేపలు పట్టే హక్కును మత్స్యకార సొసై టీకే అప్పగించిందని తెలిపారు. ఈక్రమంలో తండా వాసులు చెరువులో చేపలు పట్టడానికి వెళ్లడంతో స్థానిక పోలీస్‌లకు సమాచారం అం దించినట్లు చెప్పారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. చెరువుల పై గ్రామపంచాయితీలకు ఎలాంటి అధికారం ఉండదని, కేవలం సొసైటీలకే పూర్తి హక్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ధర్నా

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మంగళపర్తి ప్రధాన రహదారిపై ఆదివారం కాంగ్రెస్ యువజన నాయకుడు అశోక్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బైఠాయించి ధర్నా చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దం కి దయాకర్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా.. దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం విచారకరమన్నారు.

• అడుగంటిన జలం.. ఎండుతున్న పొలం



రంగంపేట శివారులో ఎండుముఖం పడుతున్న వరి పంట

జిల్లాలో అత్యంత వేగంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న మండలాల్లో కొల్చారం మండలం మొదటి స్థానంలో నిలిచింది. పక్కనుంచే మంజీరా ప్రవహిస్తున్నా.. గడిచిన వర్షాకాలంలో ఆశించని స్థాయిలు వర్షాలు కురిసింది లేదు. చెరువులు, కుంటలో సైతం నీరు అత్యధిక స్థాయికి పడిపోయింది. బోర్లపై ఆధారపడి వరి పంట సాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది. చాలా చోట్ల బోర్లు వట్టిపోవడంతో పంట ఎండు ముఖం పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. – కొల్చారం(నర్సాపూర్):

• వృథాగా భగీరథ నీరు



నర్సాపూర్‌లోని ఎస్‌బీఐ కూడలి వద్ద పైపులైన్ లీకేజీ

పైపులైన్ లీకేజీ ద్వారా మిషన్ భగీరథ నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో శుద్ధి చేసిన నీరు వృథాగా పోవడంతో పాటు లీకేజీలకు మరమ్మతులు చేయనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల నుంచి పట్టణంలోని ఎస్‌బీఐ కూడలి వద్ద పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతున్నాయి. మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తు న్నారని విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి రాకపోకలకు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – నర్సాపూర్:

ఘనంగా సికింద్లాపూర్ జాతర

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని సికిం ద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి జాతర భక్తిశ్రద్ధ లతో కొనసాగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పవిత్ర కోనేరులో స్నానమాచ రించి లక్ష్మీనర్సింహస్వామికి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైనున్న స్వామివారిని కాలినడకన వెళ్లి దర్శించుకు న్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్ గుప్తా, ప్రధాన అర్చకుడు ధనుంజయ్‌శర్మ, సిబ్బంది నర్సింహరెడ్డి, విద్యాకర్‌చారి, నరేష్ చారి, తదితరులు ఉన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఇన్‌చార్జి ఈఓ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి పం చామృతాలతో అభిషేకం నిర్వహించారు.

జాతర.. సీసీరోడ్డుకు పాతర

- కానరాని క్యూరింగ్
- పట్టని నాణ్యత



ఏడుపాయలలో వేస్తున్న సీసీరోడ్డు

పాపన్నపేట(మెదక్): రెండు రోజుల్లో జాతర ఉండ గా.. సీసీ రోడ్డుకు పాతర వేస్తున్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయం రూ.25 లక్షల రోడ్డు మన్ని కకు ముప్పుగా పరిణమించింది. ఏడుపాయల్లో సీసీరోడ్డు వేసేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.25 లక్షలు మంజూరయ్యాయి. అయితే ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే మహా జాతరకు సుమారు 15 లక్షల మంది భక్తులు వస్తారు. దుర్గమ్మ ఆలయానికి వెళ్లే ప్రధానదారిలో ఉన్న రాజగోపురం నుంచి మూల మలుపు వరకు సుమారు 120 మీటర్లు సీసీరోడ్డు వేస్తున్నారు. ఎం త లేదన్నా.. సీసీ రోడ్డును కనీసం 10 రోజులు అయినా.. క్యూరింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే రెండు రోజుల్లో జాతరకు లక్షలాది మంది భక్తులు ఇదే రోడ్డు గుండా అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి వెళ్తారు. క్యూరింగ్ చేయాలంటే కట్టలు కట్టి నీరు పోయాలి. అది జాతరలో సాధ్యం అయ్యే పని కాదు. ఒకవేళ ఆ ప్రయత్నం చేసినా, ట్రాఫిక్ సమస్య ఏర్పడి తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉం ది. మండుతున్న ఎండల్లో రూ.25 లక్షల రోడ్డు నాశ నమయ్యే అవకాశం ఉందని భక్తులు వాపోతు న్నారు. ఇదే దారి గుండా ఈ నెల 27న బండ్లు, 28న రథం తిరుగుతాయి. అధికారుల అనాలోచిత నిర్ణయం సీసీరోడ్డు ఉనికికి ముప్పుగా పరిణమిం చింది. ఈ విషయమై పీఆర్ ఏఈ పోచయ్యను వివ రణ కోరగా.. రెండు రోజుల క్రితమే ప్రొసీడింగ్ ఇచ్చారని, జాతర సమయంలో క్యూరింగ్ కష్ట మేనని అన్నారు.

అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి



నర్సాపూర్‌లో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడు

బీజేపీ జిల్లా ఇన్‌చార్జి మురళీగౌడ్

నర్సాపూర్: ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించేం దుకు పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి మురళీగౌడ్ సూచించారు. ఆదివారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పార్టీ ముఖ్య నాయ కుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.. బీజేపీ బలపర్చిన పట్టభ ద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిం చేందుకు నాయకులందరు కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ మాట్లా డుతూ.. తమ అభ్యర్థులను గెలిపించేందుకు అం దరు కష్టపడి పని చేయాలని చెప్పారు. ప్రతీ ఓటర్ కలిసి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరాలని తెలిపారు. సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షు రాలు గోదావరి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, పార్టీ నాయకులు శ్రీనివాస్, రమే శ్‌గౌడ్, రాజేందర్, బుచ్చేష్, పద్మ, సులోచన తది తరులు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచే క్రమశిక్షణ నేర్పాలి



కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు

రామాయంపేట(మెదక్): ఎనిమిదేళ్ల వయసు నుం చే చిన్నారులకు క్రమశిక్షణ నేర్పాలని విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సేవా సంయోజక్ విద్యాన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వివేకానంద ఆవాస విద్యాలయం 19వ వార్షికోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని, దాని కాపాడుకోవడానికి చిన్నారులకు సంస్కారం నేర్పి సైనికుడిలా తయారు చేయాలన్నా రు. శిశు మందిరాలు అందుకు వేదికలు అవ్వాల న్నారు. హిందూ శబ్దాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది వివేకానందుడు అని ఆయన స్ఫూర్తిని కొన సాగించాలన్నారు. అన్ని రంగాల్లోనూ ధార్మిక చిం తన కలిగిన యువకులు ఉండాలన్నారు. కార్యక్ర మంలో ప్రధానవక్త విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సేవా సంయోజక్ కుందూరు విద్యాన్‌రెడ్డి, కిమ్స్, స న్ షైన్ ఆస్పత్రుల ఎండీ గురువారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, విశ్రాంత విద్యుత్ ఏడీ మధు సూదన్ రెడ్డి, ఇఫ్కో మాజీ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఆవాస భారతి ప్రాంత ఉపాధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, వివేకానంద ఆవాస విద్యాలయం వ్యవస్థాప కుడు, సేవాసమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



నిరాహార దీక్షల్లో పాల్గొన్న జేఏసీ నాయకులు

నర్సాపూర్: గుమ్మడిదల్ల మండలం ప్యారానగర్‌లో డంప్‌యార్డు ఎత్తి వేయాలన్న డిమాండ్‌తో నర్సా పూర్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీ క్షలు ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరాయి. దీక్షల్లో మాజీ జెడ్పీటీసీ మాధవి, జేఏసీ నాయకులు సత్యంగౌడ్, భిక్షపతి, రాంచందర్, జగదీశ్వర్, ఆనం ద్‌కుమార్, దశరథ, నవీన్, నాగేందర్‌గౌడ్, చంద్ర శేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



శివస్వాములు, అర్చకులు ర్యాలీ

చెరువును కాపాడుదాం

నర్సాపూర్: నర్సాపూర్ చెరువును కాపాడుదామని శివదీక్ష పరులు ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గుమ్మడిదల్ల మండలం ప్యారానగ ర్‌లో ఏర్పాటు చేస్తున్న డంప్‌యార్డుతో నర్సాపూర్ అడవులతో పాటు చెరువు పాడవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ అర్చకుడు వీరప్ప గురుస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.

అనారోగ్యంతో పోస్ట్‌మ్యాన్ మృతి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కల్వ కుంట గ్రామానికి చెందిన పోస్ట్‌మ్యాన్ కిడ్నీ వ్యాధితో ఆదివారం మృతి చెందాడు. కల్వ కుంటకు చెందిన బురాని యాదగిరి కొంతకా లంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఈయన నార్లాపూర్‌లో బ్రాంచ్ పోస్ట్‌మ్యాన్‌గా పనిచేశాడు.

సమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యం



పెద్దశంకరంపేటలో బీజేపీ నాయకుల ప్రచారం



పాపన్నపేట(మెదక్): మాట్లాడుతున్న మల్లేశ్‌గౌడ్



కౌడిపల్లి(నర్సాపూర్): మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్

పెద్దశంకరంపేట(మెదక్): నిరుద్యోగుల, ఉపాధ్యా యులు సమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేట మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలను గెలిపిం చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో బీజేపీ అభ్య ర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు కృషి చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ అన్నారు. ఆదివారం కొలిపల్లిలో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి, ఆయా గ్రామాల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు, అంజిరెడ్డి, కొమురయ్యల గెలుపు కోసం ఓటర్ల వద్దకు వెళ్లి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండలాధ్యక్షుడు రాకేశ్, నాయకులు అశోక్, రాజు, కృష్ణ, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

వెల్దుర్తి(తూప్రాన్): ఉపాధ్యాయ, పట్టభద్రుల సమ స్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యమని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ మండల పార్టీ ఇన్‌చార్జి నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఉపాధ్యాయ, పట్టభద్రులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. నిరుద్యోగ భృతి, ఆడ పిల్లలకు స్కూటీలు ఎప్పుడు పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. గతంలో చార్మినార్ జోన్‌లో ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్‌లో కలపడంతో యువతకు ఉద్యోగ అవ కాశాలు కష్టతరంగా మారాయని, ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఉమ్మడి మెదక్ జిల్లాను తిరిగి చార్మినార్ జోన్‌లో కలిపేలా నూతన ఎమ్మెల్సీలు కృషి చేస్తారని తెలిపారు.

అభ్యర్థుల విజయానికి కృషి

పాపన్నపేట(మెదక్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం కొత్తప ల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పచాస్ ప్రముఖ్ కమిటీ లను నియమించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైం దన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రధాని మోదీ చేస్తున్న కృషిని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష



నర్సాపూర్: పరీక్ష సెంటర్‌ను తనిఖీ చేస్తున్న ఎంఈఓ తారాసింగ్



కౌడిపల్లి(నర్సాపూర్): పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు



చేగుంట(తూప్రాన్): పరీక్ష కేంద్రంలో హాల్‌టికెట్ నంబర్లు చూస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ తారాసింగ్ తెలిపారు. నర్సా పూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎస్టీ గురుకుల పాఠశాలతో పాటు మండలంలోని రెడ్డిపల్లి, పెద్దచింతకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. నాలుగు సెంటర్లలో 1155మంది హాజరయ్యారని, 36 మంది గైర్హాజరయ్యారని వివరించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్ ఆధ్వర్యంలో కౌడిపల్లిలో మొదటిసారిగా గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహిం చారు. పరీక్ష కేంద్రంలో మొత్తం 238 విద్యార్థులకు గానూ 231 మంది హాజరయ్యారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో ఆదివారం గురుకుల ప్రవేశ పరీక్షను నిర్వహించారు. చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన స్పోర్ట్స్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు 8మంది విద్యార్థులు గిరిజన స్పోర్ట్స్ గురుకులంలో 514 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో జరిగిన గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 6 నుంచి 9వ తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహిం చిన ఈ పరీక్షకు 677 మందికి గాను 668 మంది హాజరయ్యారు. 9 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ సత్య కుమారి తెలిపారు.

హాల్ టికెట్ల పేరుతో బెదిరింపు తగదు

తూప్రాన్: వార్షిక పరీక్షల సమయంలో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్ల పేరుతో ప్రైవేట్ కళాశా లల యాజమాన్యాలు విద్యార్థులను బెదిరింపులు చేస్తున్నారని యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ ప్రైవేట్ కాలేజీలు కనీస సౌకర్యాలు లేకున్నా.. నడిపిస్తున్నారని ఆ రోపించారు. లేనిపోని ఫీజులను సృష్టిస్తూ ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని బెదిరించే కళాశా లల గుర్తింపు రద్దు చేయాలని ఇంటర్ నోడల్ అధికారిని కోరారు. మండలాధ్యక్షుడు పవన్, నాయకులు అజయ్, గణేశ్, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ వైభవంగా దుర్గామాత బోనాలు



కొల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనా పూర్ గ్రామ శివారు, ఘనాపూర్ ఆనకట్ట ఎగువ భాగంలో ఉన్న దుర్గామాత వార్షికోత్సవాలు ఆది వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాఘ అమావాస్య ఏడుపాయల వనదుర్గదేవి ఉత్సవా లకు ముందు జరిగే ఈ వేడుకలు గ్రామానికి చెం దిన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి బోనాలను పోతరాజుల విన్యాసాలు, తీన్మార్ డప్పుల దరు వులతో ఊరేగించి, అమ్మవారికి బోనాలు సమర్పిం చి, మొక్కులు చెల్లించుకున్నారు.

ముత్రాజ్‌పల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముత్రాజ్‌ప ల్లిలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వారఇషకో త్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం గ్రామస్తులు బోనాలు తీసి, మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్, గ్రామ స్తులు పాల్గొన్నారు.

◆ శంకరప్ప ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తా

చిన్నశంకరంపేట(మెదక్): ఇరవై ఐదేళ్లుగా సర్పం చ్‌గా సేవలు అందించిన తన తాత శంకరప్ప ఆశ యాన్ని ముందుకు తీసుకెళ్తానని ఎన్‌ఆర్‌ఐ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన చిన్నశంక రంపేటలో పర్యటిస్తూ గ్రామాభివృద్ధికి కృషిచేశార న్నారు. ప్రజల కోరిక మేరకే తాను అమెరిక నుంచి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు వచ్చానన్నారు. పేద ప్రజలకు తన అండదండలు ఎల్లప్పుడు ఉం టాయని స్పష్టం చేశారు. ఆయన వెంట గ్రామాల యువజన సంఘాల సభ్యులు ఉన్నారు.

◆ ప్రత్యేక పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చ కులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిటు కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముం డేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు చేశామ న్నారు. భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు.

◆ మల్లన్న జాతర ప్రారంభం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని శేరీలలోని మల్లన్న ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆలయం వద్ద ఎడ్లబండ్లను ఊరేగించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, మేకపాటేళ్లతో ఫలహార బండి ఊరేగింపు వంటి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు పలు ఏర్పాట్లు చేశారు.